విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలుగుల అర్జునరావు, మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం కృష్ణ దేవి పేట గ్రామంలో సచివాలయం వద్ద నిరసన చేపట్టి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలోని ఖరీఫ్ పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయ కూలీలను, రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు, వ్యవసాయ రైతు కూలీలకు ఉపాధి చూపి ఆకలి తీర్చి వలసలను తక్షణమే ఆపాలని అన్నారు. అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రజా సంఘాల నాయకులు మేక సత్య నారాయణ, జి.రాధాకృష్ణ, మేక భాస్కరరావు, సియాద్రి వాసుదేవ రావు, పందిరి రాజబాబు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు విశాఖపట్నం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శనివారం ఏ.ఎం.సిలో జరగనున్న శతాబ్ది వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ శుక్రవారం సాయంత్రం విశాఖపట్నంకు చేరుకున్నారు. జిల్లాకు విచ్చేసిన ఆయనకు విమానాశ్రయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని, నగర మేయరు గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జి.సుబద్ర, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమీషనర్ ఎ.రవిశంకర్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, తదితరులు గవర్నర్‌కు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

అర్జీలపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: జగనన్నకు చెబుదాం (స్పందన)కు వచ్చే అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బుచ్చయ్యపేటలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమాధానంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలియజేయాలన్నారు. అర్జీలను వేగంగా పరిష్క రించాలన్నారు. స్పందనకు 393 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, జిఎస్ విఎస్ ప్రత్యేక అధికారి మంజుల వాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై మండిపడ్డ కలెక్టర్

విశాలాంధ్ర - అరకులోయ: అరకులోయలో శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సుమిత్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్నకు చెబుదాం స్పందన పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదులను చూడకపోవటం, చూసినా తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల కలెక్టర్ అధికారులపై సీరియస్ అయ్యారు. ఇంకోసారి ఇలా జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆర్థిక, ఆర్థికేతర ఫిర్యాదులను గుర్తించి ఆర్థిక పరమైన ఫిర్యాదులపై ఉన్నతా ధికారులకు నివేదించాలని, ఆర్థికేతర ఫిర్యాదులపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలను రెండు, మూడుసార్లు తిప్పించటం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

విశాలాంధ్ర - ముంచిం గిపుట్టు: మండలంలో గల పనసపుట్టు గ్రామ పంచాయతీ పోతురాజుపుట్ పాఠశాలలో 20 మంది విద్యార్థిని, విద్యార్థులకు జర్రెల సర్పంచ్ బొర్గం భాగ్యవతి చేతుల మీదుగా స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా జర్రెల సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని చక్కగా చదువుకొని మంచి స్థాయికి ఎదిగి దేశాన్ని, రాష్ట్రా న్ని పరిపాలించే పౌరులుగా ఎదగాలన్నారు. పోతురాజుపుట్టు పాఠశాలలో సుమారు 20 మంది విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్, ఇంగ్లీష్ ప్రైమరీ పుస్తకాలు అందించామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు లకే దాసు, వైసీపీ నేత నాయకం సురేష్, బొర్గం సింహాద్రి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన టూరిస్ట్ కారు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండలంలోని కురిడ్డి సమీపంలోని అరుకు పాడేరు ప్రధాన రోడ్డు వద్ద టూరిస్ట్ కారు బైక్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో భార్య భర్తలతో పాటు మరో ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. హుంకుంపేట మండలం కొట్నపల్లి పంచాయతీ మత్స్యపురం గ్రామానికి చెందిన కొర్రా కృష్ణరావు తన భార్యతోపాటు ఇద్దరు పిల్లలతో శుక్రవారం అరకు వైపు నుంచి తమ స్వగ్రామంలో ద్విచక్ర వాహనంలో వెళుతుండగా చాపరాయి జలపాతం నుంచి నుంచి అరకు వెళు తున్న టూరిస్ట్ కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలతో పాటు ఇద్దరు పిల్లలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై సంతోష్ కుమార్ సహకారంతో అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన టూరిస్టులు ప్రమాదం జరిగిన ప్రదేశంలో కారును అక్కడే వదిలి పరారైనట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవసరం అయితే

దేవాదాయ శాఖ మంత్రిని కలుస్తాం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి చెంతన ఉన్న సింహగిరి వర్తక సంఘం వారు తమ దుకా ణాలు, నిర్వాహకులు దేవస్థానం సాంకేతిక విభాగం అధికారులతో సమావేశం అయ్యారు. కొండపై ప్రస్తుతం ఉన్న దుకాణాల ప్రదేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీమ్ ద్వారా త్వరలో నిర్మాణం కానున్న నూతన దుకాణ సముదాయంలో మూడు అంతస్తులు భవ నంలో మొదటి అంత స్తులో మాకు దుకాణాలు వద్దు, మూడవ అంత స్తులో దుకాణాలు నిర్మించి మాకు అప్పగించాలని లేకుంటే దక్షిణ రాజగోపురం లేదా నిత్యాన్నదాన ప్రసాదం భవనం ప్రక్కన లేదంటే ప్రధాన రాజగోపురం ఎదురుగా ఉన్న పాదాలమ్మ, బంగారమ్మ ఆలయం ప్రక్కన రెండు అంతస్తులు భవనం నిర్మించి సెల్లార్ వాహనాల పార్కింగ్‌కు కేటాయించి రెండవ అంతస్తులో దుకాణాలు ఇవ్వాలని నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యలపై దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణను కలిసి విన్నవిస్తామన్నారు.

నేటి నుండి సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - కె.కోటపాడు: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఖర్చు చేసిన నిధులపై పలు శాఖల అధికారులు శని వారం నుండి పది రోజుల పాటు ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించనున్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా విజిలెన్స్ అధికారిణి పి.నిర్మలాదేవి వెల్లడించారు. 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, అటవీ శాఖల ద్వారా వేతన రూపంలో ఎనిమిది కోట్ల రూపాయలు, మెటీరియల్ ఖర్చుల రూపంలో 5.5 కోట్ల రూపాయలు వినియోగించడం జరిగిందన్నారు. మొత్తం పనుల ఖర్చులపై ఎస్ఆర్పీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏడుగురు డిఆర్పీలు, ఏడుగురు విఎస్ఏలతో తనిఖీ చేపట్టడం జరుగు తుందన్నారు. నవంబర్ 10వ తేదీన పూర్తి స్థాయిలో ఆడిట్ వివరాల అంద జేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీర్ బాలాజీ అప్పారావు, పశుసంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్ బైరాగి, ఉపాధి హామీ ఏపీవో అప్పలరాజు పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

61వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష



విశాలాంధ్ర - మల్కాపురం: విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త ఆదారి ఆనంద్ కుమార్ ఆదేశాలతో 61వ వార్డుకు సంబంధించిన ఇండస్ట్రియల్ కాలనీ - 1(1086340) సచివాలయం పరిధిలో శుక్రవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం జరిగింది. వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేరువ కావడానికి ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిం చారన్నారు. నియోజకవర్గం ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జేపీసీ కన్వీనర్ బోగవెల్లి నాగభూషణం, సిహెచ్ పాండు, జివిఎస్ఎన్ రాజు, కొల్లు నూకరెడ్డి, భూసా అప్పల రెడ్డి, సిహెచ్ నూకరాజు, ఎల్లేటి విజయ్, స్వప్న, పిలకవర, మంగ సోను, లాయర్ రాజు, వద్దాది రవణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీ పరారీ

విశాలాంధ్ర - యలమంచిలి: జ్యుడీషియల్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న పిల్లా నూకరాజు (31) అనే వ్యక్తి ఎస్కార్ట్ పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న సంఘటన యలమంచిలి పట్టణంలో చోటుచేసుకుంది. ఈ విషయంపై యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ గఫూర్, పట్టణ ఎస్సై కె.పాపినాయుడు తెలిపిన వివరాల ప్రకారం ఎస్.రాయవరం పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని ఈ నెల 14న ఎస్.రాయవరం పోలీసులు అరెస్టు చేసి యలమంచిలి ఏజేఎఫ్ఎం కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించి విశాఖ కేంద్ర కారాగారానికి జ్యుడీషియల్ రిమాండ్‌కి తరలించారు. తిరిగి శుక్రవారం కోర్టు వాయిదా కావడంతో ఎస్కార్ట్ పోలీసులు ఆర్టీసీ బస్‌లో తీసుకువచ్చారు. కాంప్లెక్స్‌లో బస్ దిగి వాష్ రూమ్‌కి వెళ్లి వస్తానని బాత్రూమ్ నుంచి క్షణాల్లో నిందితుడు పరారయ్యాడు. ఎస్కార్ట్ పోలీసులు ఎంత వెతికినా నూకరాజు కనిపించకపోవడంతో తక్షణమే యలమంచిలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితుడు పిల్లా నూకరాజుపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై కె.పాపినాయుడు తెలిపారు.

పత్రాలు లేని మూడు ఆటోలు సీజ్

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండలం డముకు జంక్షన్ వద్ద వాహన తనిఖీలో మూడు ఆటోలు సీజ్ చేసినట్లు అనంతగిరి ఎస్.ఐ కె.రాము తెలిపారు. శుక్రవారంనాడు నిమ్మలపాడు నుండి డముకు వస్తున్న మూడు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వస్తుండగా ఆటోను ఆపి తనిఖీ చేశామన్నారు. ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, సి బుక్‌లు లేకపోవడంతో ఆటో డ్రైవర్లపైన కేసు నమోదు చేసి,ఆటోలను సీజ్ చేశామన్నారు. డ్రైవర్లు ఎటువంటి డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ రికార్డ్స్ లేకుండా వాహనములు నడిపినా చర్యలు తప్పవన్నారు.

ఓటర్ జాబితాలో అభ్యంతరాలు తెలపండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రత్యేక సంక్షిప్త సవరణలో భాగంగా నిర్వహించిన ఓటరు జాబితా ముసాయిదా ప్రచురణ ఈ నెల 27న జరిగిందని, వాటిలో అభ్యంతరాలు ఉంటే తమకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల ముసాయిదా ప్రచురణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో 19 లక్షల 15 వేల 682 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 9 లక్షల 51వేల 11మంది పురుషులు, 9 లక్షల 64 వేల 538 మంది మహిళలు, 133 మంది థర్డ్ జెండర్ ఉన్నట్లు వివరించారు. ఓటరు లిస్టులను ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలన్నారు. క్లైములు, అభ్యంతరాలను అక్టోబర్ 27 నుండి డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగు తుందని తెలిపారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, భారతీయ జనతా పార్టీ ప్రతినిది ఎన్.విజయానందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎస్.సుధాకర్, టీడీపీ ప్రతినిధి పాసర్ల ప్రసాద్, వైసీపీ ప్రతినిధి జి.రవికుమార్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బి.కృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి కె.ఎం.రాజు, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర - కశింకోట: కశింకోట మండలంలో జాతీయ రహదారి గుండా ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అనకాపల్లి జిల్లా ఎస్పీ కే.వి.మురలీకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. జిల్లాలోని, మండలాల పరిధిలోని ఉన్న రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, రవాణాను నియంత్రించేందుకు జిల్లాలో ఏజెన్సీ పరిసర ప్రాంతాలలోని నాలుగు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. జాతీయ రహదారి గుండా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించడమే కాకుండా, ప్రమాదాల నివారణకు మరింత మెరుగైన సామర్థ్యం గల కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన, రికార్డులను, కేసులు వివరాలను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ సుబ్బరాజు, అనకాపల్లి రూరల్ సీఐ ఏ. రవికుమార్, ఎస్సై ఏ.ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూములను కాపాడుకునేందుకే తోటల్లోకి వెళ్లాం

విశాలాంధ్ర - పాయకరావుపేట: ప్రభుత్వం మంజూరు చేసిన భూములను కాపాడుకునేందుకే తమ భూముల్లోకి వెళ్లామని మండలంలోని రాజ గోపాల పురం గ్రామానికి చెందిన చేపల శ్రీరామమూర్తి తెలిపారు. డి పట్టా భూముల్లో వివాదం అనే కథనం విశాలాంధ్రలో ప్రచురితమైంది. ఈ మేరకు స్పం దించిన ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ 1993లో 270మంది పేదలకు 270 ఎకరాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో 200మందికి ప్రభుత్వం మంజూరు చేసిన అసలైన లబ్ధిదారుల పేర్లు ఉన్నాయని తెలిపారు. కొన్ని భూములకు సంబంధించి ఆన్‌లైన్‌లో పేర్లు మారాయని తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో జీడి తోటలు వేశామని తెలిపారు. జీడి పిక్కల లీజుకు ఇస్తే లీజు తీసుకున్న వారు దౌర్జన్యంగా భూములు ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ విషయమై తమ దగ్గర ఉన్న ఆధారాల ప్రకారం 8నెలల క్రితం 74మంది కలిసి కోర్టులో కేసు వేశామని తెలిపారు. తమ భూముల్లోకి వెళ్లినందుకు కొంతమంది తమపై వాగ్వివాదానికి దిగారని చేపల శ్రీరామమూర్తి తెలిపారు.

గీతంలో 5జి యూజ్ కేస్‌ల్యాబ్

విశాలాంధ్ర - మధురవాడ: 5జి టెక్నాలజీపై ఉన్నత విద్యా సంస్థలలో అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు లోతైన అధ్యయనాలు జరపడానికి వీలుగా భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ విభాగం దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 100 5జి యూజ్‌కేస్ ల్యాబ్‌లలో ఒకటైన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 5జి ప్రయోగశాలను దేశ ప్రధాని నరేంద్రమోడి శుక్రవారం వర్చ్యువల్‌గా ప్రారంభించారు. దాదాపు 80శాతం ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన ఈ 5జి ప్రయోగశాలలో అప్లికేషన్ సర్వర్, రూటర్, ఐఓటి గేట్‌వే, మిడ్‌బ్యాండ్, 5జి సిమ్స్, డొంగిల్స్ తదితరాలను మేనేజ్‌మెంట్ డ్యాష్ బోర్డుతో సహ ఏర్పాటు చేశారు. ప్రధాని ప్రారంభించిన ఈ 5జి యూజ్‌కేస్ ల్యాబ్ ద్వారా విద్యా, ఆరోగ్యం, క్రీడలు, భద్రత, పర్యాటకం, వనరుల నిర్వహణ, వ్యవసాయం, విద్యుత్తు, పట్టణ నిర్వహణ తదితర రంగాలలో అధ్యయనాలు చేయడానికి వీలైన సమాచారాన్ని పొందవచ్చు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఆర్.శిరీష, టెలికమ్యూనికేషన్ విభాగం విజయవాడ డైరెక్టర్ జి.వి.మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాఫీ మద్దతు ధరకు చర్యలు

విశాలాంధ్ర - అనంతగిరి: ప్రభుత్వ ఆదేశాల మేరకు కాఫీ కనీస మద్దతు ధరకు జీసీసీ కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకొంటుదని కాశీపట్నం జీసీసీ బ్రాంచ్ మేనేజర్ మురళి కృష్ణ తెలిపారు. కాఫీ బోర్డు ఏపీఎస్ కమిటీ నిర్ణయించిన ధరలకే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. కల్లములో పూర్తిగా ఆరబెట్టిన కాఫి పల్పర్ ధర రూ.280, అలాగే చెర్రి కాఫీ రూ.175, అలాగే రొబస్టా చెర్రీ కాఫీ రూ.75కు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని అన్నారు. అలాగే అనంతగిరి, డముకు, కాశిపట్నం, బొర్రా జీసీసీ డీఆర్ డిపోలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పన్న దొర్ర, రాంబాబు, బలరాం, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 740543 మంది ఓటర్లు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించి ఎస్ ఎస్ ఆర్ -2024 డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విడుదల చేశారు. జిల్లాలో 7 లక్షల 40 వేల 573 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసామని చెప్పారు. ఈమేరకు డ్రాఫ్ట్ ప్రతులు ఉన్న సిడీలను రాజకీయ పార్టీల నేతలకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 అరకువ్యాలీ నియోజక వర్గంలో పురుషులు ఓటర్లు 113087, మహిళా ఓటర్లు 119243 మంది, థర్డ్ జెండర్లు 7గురు మొత్తం 2 లక్షల 32 వేల 337 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. 29 పాడేరు అసెంబ్లీ నియోజక వర్గంలో పురుష ఓటర్లు 114 146 మంది, మహిళా ఓటర్లు 122071 మంది, థర్డ్ జెండర్లు 15 మంది ఓటర్లు మొత్తం 236232 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఓటరు నమోదు, తలొగింపుపై నవంబరు 4, 5 తేదీలలోను, డిసెంబరు 2,3 తేదీలలో నాలుగు రోజులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామన్నారు. డిసెంబరు 9 వతేదీలోపు అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన ఫైనల్ ఓటరు జాబితా ప్రకటిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, కలెక్టరేట్ పరిపాలనాధికారి చిన్ని క్రిష్ణ, వివిధ రాజకీయ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

కొమరం భీమ్ వర్ధంతి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగులలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొమరం భీమ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన కొమరం భీమ్ జల్- జంగిల్- జమీన్ అనే నినాదంతో దండు కట్టి పోరుబాట సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో కర్రీ బోయిన దేముడు, దాయరి సిద్ధార్థ, సాగాని పోతురాజు గిరిజనులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పద్మనాభం: గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో పద్మనాభం మండలంలో 360 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టామని స్థానిక శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పద్మనాభం మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో శుక్రవారం సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని వాలంటీర్లతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన పాల్గొని ప్రసంగించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంటకు సంబంధించిన నిధులను పక్కదారి పట్టించి సొంతం చేసుకున్నారని అందుకే ఆయన అరెస్టయ్యారని అన్నారు. అన్ని పంచాయతీల్లో సమానంగా 93% అభివృద్ధి సంక్షేమ పనులు చేపట్టామన్నారు. అదే గత తెలుగుదేశం ప్రభుత్వంలో అయితే పంచాయతీలపై వివక్ష చూపించి ఎటువంటి అభివృద్ధి కానీ సంక్షేమ పనులు గాని చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఏయూ రిజిస్ట్రార్‌తో కెఎల్ యూనివర్సిటీ వీసీ భేటీ

విశాలాంధ్ర- విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్‌ను కె.ఎల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పార్థసారధి వర్మ శనివారం అభినందించారు. శనివారం కార్యాల యంలో రిజిస్ట్రార్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని శనివారం సందర్శించిన ఆచార్య వర్మ ఏయూ వీసీ, రిజిస్ట్రార్లతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

వారపు సంతల్లో

ఆమ్ ఆద్మీ ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండలంలోని అరకు వారపు సంతలో శుక్రవారం ఆమ్ ఆద్మీ పార్టీ విధి విధానాలు సిద్ధాంతాలపై విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మొస్య సుజాత సల్మాన్ మాట్లాడుతూ తాగునీరు, రోడ్లు, వైద్య విద్యా వంటి సౌకర్యాలు కరువయ్యాయన్నారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం, గతంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం గిరిజన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకంపనలు గుప్పి స్తున్నారే తప్ప మన్య ప్రాంతంలో ఎక్కడ అభివృద్ధి కానరాలేదని ఆమె విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఇన్చార్జి వంతల ప్రసాద్, హుకుంపేట మండల ఇన్చార్జి మహేష్ సల్మాన్ సిద్ధు, జీవన్, లక్ష్మి, నాగలక్ష్మి, మోహన్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు హాస్టల్ రోడ్డుకు మోక్షం

విశాలాంధ్ర - ఆనందపురం: హాస్టల్ రోడ్డుకు గ్రావెల్ వేసి శుక్రవారం పనులు ప్రారంభించినట్లు మండల ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. రోడ్డు కాంట్రాక్టర్ హరికృష్ణ రోడ్డుకు గ్రావెల్ వేసి పనులు ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు సుమారు 8 లక్షల రూపాయలతో రోడ్డు ఏర్పాటుకు ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు నిధులు మంజూరు చేసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. శిధిలమైన రోడ్డుకు ముందుగా గ్రావెల్ వేసి చదును చేసి కొండ ప్రాంతం నుండి వచ్చే నీరు పోవడానికి సైడ్ కాలువలు ఏర్పాటు చేసి రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు.

చీఫ్ చీటీ ప్లానర్ సురేష్

బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్‌గా బి.సురేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గత ఆరు నెలల క్రితం డైరెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన సురేష్‌ను ప్రభుత్వం జీవీఎంసీకి చీఫ్ చీటీ ప్లానర్‌గా నియమించంది. సిసిపిగా ఉన్న సునీతను అకస్మాత్తుగా బదిలీ చేశారు. సురేష్ గతంలో జీవీఎంసీ సీసీపీగా, విఎంఆర్డీఏలో సియుపిగా, జీవీఎంసీలో డీసీపీగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. విశాఖ నగర అభివృద్ధిలో సురేష్ పాత్ర గుర్తించిన ప్రభుత్వం, పురపాలక శాఖ అధికారులు మళ్లీ ఆరు నెలల్లోని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్‌గా నియమించడంపై అందరూ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన సురేష్‌ను సిటీ ప్లానర్ లక్ష్మీ దొర, డిసిపిలు నరేంద్ర నాథ్ రెడ్డి, పద్మజ, ఏసీపీలు, టౌన్ ప్లానింగ్ అధికారులు అభినందనలు తెలియజేశారు.

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
AS 4/2015
బిట్విన్
తెంటు ఆదినారాయణ ... అపిలెంటు
ఎండ్ :
తెంటు అప్పలస్వామి వగైరాలు
...రెస్పాడెంట్లు
టు
15. తెంటు శ్రీనివాసరావు తండ్రి లేటు సీతంనాయుడు. వయస్సు 55 సంllలు, ఉద్యోగి, సాక్షి పేపర్, చోడవరం, అనకాపల్లి
16. తెంటు తవిటినాయుడు తండ్రి లేటు సీతంనాయుడు వయస్సు 50 సంllలు, ఉద్యోగి, సాక్షి పేపర్, చోడవరం. అనకాపల్లి
17. మరడాన ఉమ భర్త రామక్రిష్ణ వయస్సు 45 సంllలు,రైల్వే డిపార్టుమెంటు, పూరి, ఒరిస్సా
పై నెంబరు అపీలులో పార్టీలుగా చేరే నిమిత్తం పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు రెస్పాడెంట్లుగా ఆర్ 15 టూ ఆర్ 17 పార్టీలుగా యాడ్ అయివున్నారు. సదరు అపీలు వాయిదా తే. 01-11-2023 కి వాయిదా అయియున్నది. సదరు వాయిదా దినము మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10-30 గంllలకు శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ యొక్క వాదన దాఖలు చేసుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున సదరు పిటిషనులో తీర్మాణించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.
బై ఆర్డరు
కె.ప్రసాదరావు
అపీలేంటు తరుపు అడ్వకేట్
బొబ్బిలి
బొబ్బిలి
తేది: 24-10-2023

CHANGE OF NAME
I, CHATALA RAJU (Old Name)S/o CHATLA RAMANA, D.No. 59-22-3, Reddy Street, Malkapuram, Visakhapatnam. I have changed my name as CHATLA RAJU (New Name). Here after my name is known as CHATLA Raju (New Name).

పెరటి తోటలు పెంపకంతో ఆరోగ్యం

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని ఖండేపల్లి యూనిట్ దామునాపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సంఘ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా స్థాయి పరిపాలన నిపుణులు ఆర్.వి. స్వామి నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాతాళం వెంకటలక్ష్మి కిచెన్ గార్డెన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్వాక్రా మహిళలు ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో కూరగాయ మొక్కలు పెంచుకోవడం వలన ఆరోగ్యంతో పాటు ఆర్థిక అభివృద్ధి చెందవచ్చునన్నారు. రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు, ఉత్తమం అని తెలియజేశారు. ఈ సమావేశంలో మోడల్ మేకర్ పాతాళం సత్యనారాయణ, గ్రామ సంఘ అధ్యక్షురాలు విస్సారపు లీలావతి, మండల ఇన్‌ఛార్జ్ ఎల్.సన్నిబాబు, ఎల్ 1గౌరీ శంకరి, ఎల్ 3 బలి రెడ్డి పద్మావతి, వి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కోరా చలపతిరావు (55) అనే ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. చలపతిరావు మండలంలోని జి.పి.ఎస్ నూతిగూడెం గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తు న్నారు. శుక్రవారం బాధితుడికి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం కోతులగుట్ట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చలపతిరావు తుదిశ్వాస విడిచారు. చలపతిరావు అకాల మరణం పట్ల సిపిఎం నాయకులు, యూ.టి.ఎఫ్ సంఘం ఉపాధ్యాయులు ఎంపీపీ కారం లక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు.

గంజాయి సాగుకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా చింతూరు ఇంచార్జి ఏఎస్పీ మహేశ్వరరెడ్డి, (ఓఎస్డి, రంపచోడవరం), చింతూరు సీఐ అప్పలనాయుడు ఆదేశాల మేరకు డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బాబూ నగర్, విల్లర్తి గ్రామాల్లో ఎస్సై శివ కుమార్ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివ కుమార్ మాట్లాడుతూ గంజాయినీ సాగు చేయడం, అమ్మడం , రవాణా చేయడం నేరమని, సారా తయారీ అమ్మకం నేరమని, బాల్య వివాహాలు చేయకూడదని, నక్సలిజం-మావోయిజానికి సంబంధించి ఏమైనా ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. గంజాయికి సంభందించి ఏ విషయమైనా తెలిస్తే 9381 123 100 కి కాల్ చేసి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ శ్రీను, నాగరాజు, పోసీయ్యా, కన్నప్ప రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌పీసీఎల్, చెవ్రాన్ దేశంలో కాల్టెక్స్ అర్ లూబ్రికెంట్ల ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్), చెవ్రాన్ కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ అయిన చెవ్రాన్ బ్రాండ్స్ ఇంటర్నేషనల్ ఎల్ఎల్‌సి (చెవ్రాన్)తో భారతదేశంలోని చెవ్రాన్ వారి హవోలిన్ అర్, డెలో అర్ బ్రాండెడ్ లూబ్రికెంట్ ఉత్పత్తులతో పాటు కాల్టెక్స్ అర్ బ్రాండ్ క్రింద చెవ్రాన్ వారి లూబ్రికెంట్ ఉత్పత్తుల లైసెన్సింగ్, ఉత్పత్తి, పంపిణీ ఇంకా మార్కెటింగ్‌తో కూడిన దీర్ఘకాలిక ఒప్పందాన్ని కుదుర్చు కున్నాయి. ప్రపంచంలోని ప్రముఖ చమురు, గ్యాస్ బ్రాం డ్లలో ఒకటిగా ఉందని ఆయా సంస్థల ప్రతినిధులు వెల్లడించారు.

ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - చింతపల్లి: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్థానిక ఎస్సై ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పది రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్న తమ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొదటి రోజు కొవ్వొత్తుల ర్యాలీ, మరుసటి రోజు వ్యాసరచన పోటీలు, నేడు ఓపెన్ హౌస్ పేరిట పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసులు ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలను ప్రదర్శించి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రమేష్, ఎస్సైలు అరుణ్ కిరణ్, వెంకటరమణ, పోలీసు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

నేడు జనసేన నియోజకవర్గ స్థాయి సమావేశం

విశాలాంధ్ర - పాయకరావుపేట: జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం పాయకరావుపేట గున్నయ్యశెట్టి కళ్యాణ మండపంలో శనివారం మధ్యాహ్నం 2గంటలకు జరుగుతుందని జనసేన నాయకులు గెద్దం బుజ్జి తెలిపారు. జాతీయ రహదారి తాండవ జంక్షన్ వద్ద నుండి సమావేశం జరిగే స్థలానికి ర్యాలీ జరుగుతుందని తెలిపారు. సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. నియోజవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని గెద్దం బుజ్జి కోరారు.

అమృత కలశాల సేకరణ

విశాలాంధ్ర - అరకులోయ: జవాన్లు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పౌరులను గౌరవించుకోవడానికి మేరీ మాట్ మేరా దేశ్ నా మట్టి- నా దేశం,కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం పిలుపు మేరకు భారత ప్రభుత్వం క్రీడల మంత్రిత్వశాఖ, నెహు యువకేంద్రం విశాఖపట్నం ఆధ్వర్యంలో వివిధ బ్లాకుల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా అల్లూరి సీతారామ రాజు జిల్లాలో అరుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ గ్రామాల నుంచి మట్టిని సేకరించి అమృత కలశంలో మట్టిని నింపి ఆ మట్టిని యువతి యువకులతో ఈ నెల 30, 31న జరిగే జాతీయ స్థాయి మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమానికి పంపించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామకృష్ణ చెప్పారు. ఎన్ఎస్ఎస్ పీవోలు పి నాగబాబు, వై విజయలక్ష్మీ వివిధ బ్లాకుల నుంచి సేకరించిన మట్టిని కర్తవ్యపాత్రలో పోసి గార్డెన్ ఏర్పరిచి స్తూపాన్ని నిర్మించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ వై కే యూత్ ఆఫీసర్ జి మహేశ్వరరావు, అల్లూరి సీతారామ రాజు జిల్లా మోనటరింగ్ ఆఫీసర్ విమురళి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు మేడివాడ హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - రావికమతం: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వంకాయల రామారావు, పాఠశాల సిబ్బంది అభినందించారు. మేడవాడ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న మోపాడ భాగ్యశ్రీ అండర్ 14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ, కో-కో, సాఫ్ట్బాల్, 600 - 200 పరుగు పందెం విభాగంలో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు, అలాగే అండర్ 17 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి రగ్బీక్రీడా పోటీలకు 10వ తరగతి చదువుతున్న ప్రవీణ్ ప్రకాష్, అండర్ 14 రగ్బీ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు 8వ తరగతి చదువుతున్న ఎస్.లిఖిత ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంకాయల రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు కె.గోవిందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, రమణాజీ, అప్పలనాయుడు, నాగేశ్వరరావు, మహాలక్ష్మి నాయుడు, పాపారావు, బాలరాజు, కృష్ణవేణి, అన్నపూర్ణ, పద్మావతి, శ్యామలత, శాంతి తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - అరకులోయ: అరకులోయ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమంలో నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం జారీచేసిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాజీ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పొద్దు బాలదేవ్ విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ మండలం పెదలబుడు పంచాయతీ పరిధిలో గల సచివాలయం 2లో గిరిజనేతరులైన బిసి-డి కులానికి చెందిన పిట్టల రాంబాబు , పిట్టల ప్రసాద్‌కు అరకులోయ తాసిల్దార్ కార్యాలయం నుండి తాసిల్దార్ ఎస్టీ భగత కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసి ఉన్నారన్నారు. ఇదివరకు ఆదివాసి గిరిజన సంఘం ఫిర్యాదు మేరకు పిట్టల రాంబాబు అనే గిరిజననేతరుడికి అరకులోయ తాసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టగా ఎటువంటి ఆధారాలు చూపించక లేక పోయారని, నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం మంజూరులో స్థానిక తహసిల్దార్ ప్రధాన పాత్ర పోషించి ఉన్నారని ఆయన అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

మన్యంలో నూతన పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - వి. ఆర్. పురం: చింతూరు మన్యంలో నూతన పోలీస్ స్టేషన్ల నిర్మాణాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, రంపచోడవరం ఓఎస్డీ, చింతూరు అదనపు ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కలసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎటపాక సర్కిల్ పరిధిలోని ఎటపాక గ్రామంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి, కూనవరం పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కూనవరం మండలంలోని కోతులగుట్ట గ్రామంలో స్థల సేకరణ చేసి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి, విఆర్ పురం పోలీస్ స్టేషన్ నిర్మాణానికి మండలంలోని రేఖపల్లి గ్రామంలో భూమి సేకరణ చేసి పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి శిలా ఫలకాలను ఏర్పాటు చేసి శంకుస్థాపన చేశారు. ఈ ఒక్కో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి రూ 2.4 కోట్లు హెచ్చించి నిర్మాణాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సీఐ గజేంద్ర కుమార్, ఎటపాక ఎస్సై పార్ధ సారధి, కూనవరం, విఆర్ పురం ఎస్సై వెంకటేష్, పోలీస్ హౌసింగ్ బోర్డ్ అధికారులు ఈఈ, డీఈ, ఏఈ, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రహదారులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి: ఐదు లక్షల రూపాయలు నిధులతో నిర్మించ తలపెట్టిన సిమెంటు రహదారిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ గోపి నాయక శారద అన్నారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీ పరిధిలో గల భీమసింగి గ్రామంలో గుర్తించిన రహదారి సమస్య పరిష్కారానికి పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ఆ పనులకు శుక్రవారం వైస్ ఎంపీపీ శారద శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు సెగ్గే లక్ష్మి, సచివాలయ కన్వీనర్ బెన్ని బాబు, వైసిపి నాయకులు గోపి నాయక రంగారావు, సేగ్గే రామారావు. సేగ్గే మల్లేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

మలబార్‌లో మైన్ డైమండ్ షో ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మలబార్ గోల్డ్ డైమండ్స్ విశాఖపట్నం షోరూములో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. కేవలం మలబార్ గోల్డ్ డైమండ్స్ విశాఖపట్నం షోరూంలో 27 అక్టోబర్ నుండి 04 నవంబర్ వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ తహసీల్ అహమ్మెద్ తెలిపారు.

శారదా నదిలో అక్రమ ఇసుక తవ్వకాలు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మండలంలోని జుత్తాడ గ్రామ సచివాలయం అధికారుల అండ దండలతో ఇసుకాసురులు బరి తెగిస్తున్నారని స్థానికులు, ప్రజా సంఘాల వారు ఆరోపిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా శారదా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరుపుతూ జీవ నదులను గోతులమయంగా మారుస్తున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలకు అండగా గ్రామ సచివాలయం అధికారులు వుండటంతో వీరికి హద్దే లేకుండా పోయిందని గ్రామస్థులు చెబుతున్నారు. శారద నదిలో ఇసుక తవ్వకాలు జరిపేందుకు అధికార అనుమతులు ఉన్నాయంటూ అక్రమార్కులు అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు. తునివలసకు చెందిన కొందరు రైతులు మట్టి తవ్వకాలు ఆదివారం నుండి జరుపుతున్నట్లు చెబుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

స్పందనకు 172 వినతులు: కలెక్టర్

విశాలాంధ్ర - అరకులోయ: అరకులోయ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతులు సమర్పించారు. రికార్డు స్థాయిలో 172 విన్నపాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్‌తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉందని చెప్పారు. సమస్యల పరిశ్కారానికి జిల్లా యంత్రాంగం వచ్చినందున సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు తమ సమస్యలను అర్జీలు రూపంలో సమర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జేసి జే. శివ శ్రీనివాసు, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ సిహెచ్ వెంకటేష్, జెడ్పీటీసీ శెట్టి రోషిణి, ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బిజెపి ఎస్టీ మోర్చ ప్రతినిధి కె. ఆనంద్ పద్మాపురం ప్రాథమిక పాఠశాల లో 78 మంది విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నందున అదనపు ఉపాధ్యాయులను నియమించాలని ధరఖాస్తు సమర్పించారు. అలాగే డుంబ్రిగుడ గదబలుగు గ్రామానికి చెందిన జి. రత్నమ్మ గదబలుగు పాఠశాల నిర్మాణానికి, బాత్ రూమ్ నిర్మాణానికి తన సొంత స్థలం ఎటువంటి పరిహారం తీసుకోకుండా ఉచితంగా ఇచ్చానని, ఆ పాఠశాలలో స్వీపర్ పోస్టులో తనను నియమించాలని అర్జీ సమర్పించారు.

ఏపీ మునిసిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ క్షేత్రస్థాయి పర్యటన

విశాఖ సంఘం అధ్యక్షుడిగా 'పీతల'

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మున్సిపల్ ఉద్యోగుల సమస్యల పరిష్కార కోసం ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగింది. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల మున్సిపల్ కార్యాలయాల్ని సందర్శించిన ఆ సంఘం సభ్యులు త్వరలో ఏపీలోని అన్ని కార్యాలయాల్నీ సందర్శిస్తామని ప్రకటించింది. జీవీఎంసీ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో భాగంగా విశాఖ జిల్లా కార్యవర్గాన్ని కూడా ప్రకటించింది. సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడిగా పీతల వెంకటేశ్వరరావు (శానిటరీ ఇన్స్‌పెక్టర్)ను ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డొప్పలపూడి ఈశ్వర్, ఎ.అప్పలరాజు, ఎం.రవి, కోశాధికారి టి.నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్యాం సురేందర్, కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఇదే నూతన కార్యవర్గం....

జీవీఎంసీ అసోసియే ప్రెసిడెంట్‌గా రమణ (ట్యాక్స్ కలెక్టర్), ప్రధాన కార్యదర్శిగా బిర్లంగి శంకర్రావు (సీనియర్ అసిస్టెంట్), ఉపాధ్యక్షులుగా గణపతి (ఆఫీస్ సబా ర్డినేట్), ఎల్లంనాయుడు (సీనియర్ అసిస్టెంట్), కృపానందం (సీడీవో), కార్య దర్శులుగా సయ్యద్ సుభాన్ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిలాని అప్పారావు (జీవీఎంసీ), కోశాధికారిగా వై.అప్పారావు (సీనియర్ అసిస్టెంట్) ఎన్నికై నట్టు ప్రకటించారు.

కార్యక్రమంలో జీవీఎంసీ 'జేమ్స్' అధ్యక్షుడు ఎ.అప్పల నాయుడు, ఉపాధ్యక్షుడు రాజేష్, కోశాధికారి సన్నీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. శ్రీనివాసరావు, వీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి నర్సింగరావు (సింగ్), శానిటరీ ఇన్స్‌పెక్టర్ల అసోసి యేషన్ అధ్యక్షుడు అడ్డూరి మంగరాజు పాల్గొన్నారు

సీపీఎం ప్రజా రక్షణ బేరి బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అరకులోయ: కేంద్రంలో బిజెపి పార్టీని గద్దె దించాలి ప్రజల్ని రక్షించాలన్న నినాదంతో ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో సిపిఎం పార్టీ ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు సామాన్య ప్రజలపై భారమవుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలను నశించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు తాకట్టు పెడుతున్న వైసిపి టిడిపి జనసేన పార్టీలను ఓడించాలని ఆయన తెలిపారు. జాతీయ సంపదను కాపాడాలని, ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని విభజన హామీ అమలు చేయాలని సిపిఎం పార్టీ ప్రజారక్షణ భేరి పేరుతో పేదలకు అండగా నిలవాలని అనేక పోరటలు సిపిఎం పార్టీ నిర్వహిస్తుందన్నారు. జీవో నెంబర్ 3 చట్టబద్ధత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆదివాసి గిరిజనుల హక్కులు చట్టాలు కాపాడటం కోసం జరుగుతున్న ప్రజారక్షణభేరి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు జన్ని భగత్ రామ్, కే. బుజ్జి బాబు, పి.నాని బాబు, కె.రమేష్, ఎస్.సిబో తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారూ... నన్ను నా పిల్లల్ని ఆదుకోండి..

విశాలాంధ్ర - నర్సీపట్నం: నా భర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త. ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కటౌట్ కడుతూ చనిపోయాడు. నాకు ఇద్దరు ఆడపిల్లలు. బతకడం కష్టంగా ఉంది. నా భర్త చనిపోయినప్పుడు ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ బతకడానికి దారి చూపిస్తానని హామీ ఇచ్చారు. నాకు ఏదైనా ఉపాధి కల్పించకపోతే, నా బిడ్డలను పోషించడం కష్టంగా ఉంది. నాకు బతికే మార్గం చూపండి అంటూ పట్నాల నాగ కన్యాకుమారి అనే మహిళ నర్సీపట్నం ఆర్డీవోకు అర్జీ పెట్టుకుంది. తనకు ఉపాధి చూపించకపోతే, తనకు జరిగిన మోసానికి, నమ్మకద్రోహానికి, నిరసనగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తానంటూ తెలియజేసింది. 2021వ సంవత్సరంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ జన్మదిన వేడుకలు కటౌట్లు కడుతూ నా భర్త లవకుశ విద్యుత్ షాక్‌తో మరణించాడు. అప్పట్లో ఎమ్మెల్యే గణేష్ ఉపాధి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు నాతవరం మండలం మర్రిపాలెం, కేజీబీవీ కాలేజీలో డే వాచ్ ఉమెన్‌గా ఔట్సోర్సింగ్ లో 6జూన్ 2022 జాయిన్ చేశారు. విధుల్లో చేరిన వెంటనే తొలగించేశారు. ఇదే విషయమై గ్రామ సర్పంచ్ సాంబమూర్తిని కలవగా ఈ పోస్ట్ ఎప్పుడో బేరం అయిపోయిందని ఎమ్మెల్యే నీకు ఎలా లెటర్ ఇస్తారని ఎదురు ప్రశ్నించినట్టుగా వినతిపత్రంలో పేర్కొన్నది. అప్పటినుంచి ఎమ్మెల్యే గణేష్‌ని కలిసి ఉపాధి చూపించమని తిరుగుతూనే ఉన్నానని ఎక్కడైనా ఖాళీ ఉంటే చూస్తామని, నా దగ్గరికి రావద్దు, అని ఎమ్మెల్యే కరాకండిగా చెప్పేసారని ఆమె విచారం వ్యక్తం చేసింది.

నాగులపల్లి సహకార సంఘం

ఉమ్మడి విశాఖ జిల్లాకే ఆదర్శం

విశాలాంధ్ర - మునగపాక: అనకాపల్లి జిల్లా మునగపాక మండలం నాగులపల్లి ప్రాథమిక వ్యవసాయ శాఖ సంఘం ఉమ్మడి విశాఖ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి డివిఎస్ వర్మ మాట్లాడుతూ నాగులపల్లి సాగర్ సంఘం పరిధిలో ఉన్న సభ్యులకు అన్ని రకములైన రుణ సదుపాయంతో పాటు డిపాజిట్ సేకరణ బంగారు నగలు రుణాలు అనేక సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ ప్రతి సంవత్సరం 15% డివిడెండ్ పంపిణీ చేస్తూ ఆదర్శవంతంగా నడుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు డీజీఎం శ్రీనివాస్, ఆప్కాబ్ పిడిఎస్ఎల్ మేనేజర్ రాజు, మూడు జిల్లాల యొక్క సుమారు 30 మంది కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు మల్ల ఉమామహేశ్వర అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ సంఘం సభ్యుల యొక్క నిజాయితీ పాలకవర్గం సిబ్బంది యొక్క కృషితో ఇంత అభివృద్ధి సాధించినట్లుగా తెలియజేశారు. ఈ సమావేశంలో సుమారు 20 మంది మహిళలకు నాలుగు మహిళ జాయింట్ లైబిలిటీ గ్రూప్‌లకు 2 లక్షల రూపాయలు రుణాలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సంఘ సీఈవో మల్ల స్వామి, సంఘ పాలకవర్గ సభ్యులు నరాల శెట్టి బాబురావు, కోయిలాడ యాదయ్య నాయుడు, తిమ్మరాజుపేట, తుమ్మపాల చూసుకోండ, కసింకోట కార్యదర్శులు ఐఎస్ మహేశ్వరరావు, ఓయన్ ఈశ్వరరావు, సోమ నాయుడు, నూకేశ్వరరావు పాల్గొన్నారు.

మళ్లీ ఘాటెక్కిన ఉల్లి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఉల్లి ధర మళ్ళీ ఘాటెక్కింది. ఉల్లిపాయ దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో ప్రస్తుతం కేజీ 70 రూపాయలు పలుకుతుంది. దీని ధర మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆ మధ్య ఉల్లిపాయలు కేజీ రూ.150 వరకు పలికి రాను రాను తగ్గుముఖం పట్టి 30కి చేరుకుంది. కొంతకాలం అస్థిరంగా మళ్లీ వారం రోజులుగా పెరుగుతూ రూ.50 కి చేరుకుని ఇప్పుడు 70 పలుకుతుంది. దసరా పండగ సీజన్లో వినియోగం ఎక్కువ కావడంతో రేట్లు పెరగడానికి కారణంగా కనిపిస్తుంది.

శివాలయంలో కప్పస్తంభం ఏర్పాటు

విశాలాంధ్ర - ఆనందపురం: శివాలయంలో కప్పస్తంభం ఎంతో ఆకర్షణగా కనిపిస్తుంది. ఇప్పటివరకు సింహాచలం దేవస్థానంలో చూస్తున్న కప్పస్తంభం ఆనందపురం మండలం భోని శివాలయంలో నల్లటిరాయితో కప్పస్తంభం నిర్మిం చారు. ఈ కప్పస్తంభంపై సంస్కృతంలో రాసిన అక్షరాలు పరిశీలించిన పురావస్తు శాస్త్రవేత్తలు సింహాచలం కప్పస్తంభం ఎంతో శక్తివంతమైనదిగా నిర్ధారించారు. ఆనందపురం సింహాచలం కప్పస్తంభం శక్తితోనే బోని శివాలయంలో కప్పస్తంభం ఏర్పాటు చేశారు. గోస్తని తీరంలో స్వయంభుగా శివలింగం వెలిసిందని అర్చకులు విజయ సంతోష్ శర్మ చెప్పారు. 3000 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయంలో శివుడు స్వయంభుగా వెలసినట్లు శిలా శాసనాలు చెబుతు న్నాయి. బోని శివాలయం అభివృద్ధి విషయంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బోని అప్పల నాయుడు, సర్పంచ్ బోని సన్యాసినా యుడు కృషి చేస్తున్నారు. ఆలయంలో ధ్వజస్తంభం నిర్మించారు.

పోలీస్ ఓపెన్ హౌస్ ప్రదర్శన

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జడ్డంగి పోలీసులు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ఎస్‌కె బాజిలాల్, జడ్డంగి సబ్ ఇన్స్పెక్టర్ టీ రఘునాధరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండలంలోని పలు పాఠశాల విద్యార్థులను ఆహ్వానించడం జరిగిందన్నారు. పోలీసులు విధులు ఎలా నిర్వహిస్తారు, విధి నిర్వహణలో ఎటువంటి పరికరాలను ఉపయోగిస్తారు అన్న దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

పాడేరు ఏఎస్పీని కలిసిన తిలక్

విశాలాంధ్ర - అరకులోయ: పాడేరు అడిషనల్ సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ ఏఎస్పీ దీరాజ్‌ను శుక్రవారం ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ దక్షిణ భారత కోఆర్డినేటర్ ఎంవిఎస్‌జి తిలక్ మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే దీరజ్ ఐపిఎస్‌కు ఎంపికై ప్రస్తుతం పాడేరు ఏఎస్పీగా విధులు నిర్వహించడం విశాఖపట్నం వాసులకు గర్వకారణమని అన్నారు. ఆయన నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని, వారి తండ్రి కె.వి రమణ పోలీస్ అధికారిగా సేవలు అందిస్తున్నారని ఆయన స్పూర్తితో పోలీస్ శాఖలో చేరి ఐపిఎస్ అధికారిగా దీరజ్ సేవలు అందిస్తున్నారని అన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రూరల్ ఎస్సై కె.సన్నిబాబు ఆధ్వర్యంలో యలమంచిలి మండల పరిధిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు 'లైంగిక వేధింపులు నుంచి మహిళలు, పిల్లలకు రక్షణ-సామాజిక పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీరిలో బాగా వ్యాసం రాసిన ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వనున్నట్లు సన్నిబాబు తెలిపారు.

పాఠశాలలకు టాయిలెట్ క్లీనర్స్ పంపిణీ

విశాలాంధ్ర - మాకవరపాలెం: రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన మరుగుదొడ్ల నిర్వహణకు సంబంధించిన రసాయనాలు టాయిలెట్ క్లీనర్స్‌ను శుక్రవారం ఎంఆర్‌సి భవనంలో పాఠశాలల ఉపాధ్యాయలకు మండల విద్యాశాఖ అధికారి పిఎస్ఎన్ మూర్తి పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాల గ్రంథాలయాలకు ప్రభుత్వం సరఫరా చేసిన గ్రంథాలయ పుస్తకాలు, మధ్యాహ్నా భోజన నిర్వహణ నిమిత్తం వంట చేయుటకు వంట పాత్రలను మండలంలో పాఠశాలలకు ఎండియు వెహికల్స్ ద్వారా పంపిణీ చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

క్రిమినల్ క్యాంపు కోర్టు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఎటపాక: క్రిమినల్ క్యాంపు కోర్టు ఎటపాకలో ఏర్పాటుచేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఎటపాక తహశీల్దార్ కార్యాలయంలో క్యాంపు కోర్టు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారం కొరకు సివిల్ మొబైల్ కోర్టు నిర్వహించారని, దీనితోపాటు క్రిమినల్ కోర్టు ఏర్పాటు చేస్తే విలీన మండలాలైన చింతూరు, వి ఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాల కక్షి దారులకు దూరం తగ్గించినట్లు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డిఎం జాన్ రాజ్, పి వి కే చారి, పదీసిరి శ్రీనివాస్, గోడపర్తి నాగరాజు, వల్లంటి ప్రవీణ్, వి. రవితేజ, పి.రవి వర్మ, ధన్నానా రాము, టి.వసంత రావు, పేరాల వెంకటేశ్వర్లు, బాసం శారద, ఎం.వి.రమణ రావు, ఇ.శ్రీను పాల్గొన్నారు.

పట్టణ ప్రజలపై భారాలు వేసే సంస్కరణలపై ఉద్యమించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసీపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, సంస్కరణలు పట్టణ ప్రజలపై పెను భారాలు పడుతున్నాయని వీటిని పట్టణ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి. హెచ్.బాబురావు పిలుపునిచ్చారు. శుక్రవారం దాబాగార్డెన్స్‌లో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సంస్కరణలు - పట్టణ ప్రజలపై దుష్ప్రభావం అనే అంశంపై రాష్ట్ర స్థాయి సెమినార్ సిపిఎం నిర్వహించింది. బాబురావు ముఖ్యవక్త గా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, పట్టణ సంస్కరణలు వలన పట్టణ ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ఇప్పటికే ఆస్తి విలువ ఆధారిత పన్నులు, చెత్తపన్ను, మురుగునీటి పన్నులతో పాటు అమృతపథకం పేర కొళాయిలకు నీటి మీటర్లు బిగించబోతున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి ప్రజలపై భారం మోపుతున్నాయన్నారు. నవంబర్ 15న లక్షల మందితో ప్రజా రక్షణ భేరి జరుగుతుందన్నారు. సిపిఎం జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి గంగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, విజయవాడ టాక్స్ పేయర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ ఎంవి ఆంజనేయులు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కార్యదర్శి ఎ.అజ శర్మ, బొట్టా ఈశ్వరమ్మ, జగన్, ఆర్.కెయస్‌వి కుమార్, పీపుల్ ఫర్ ఇండియా నాయకులు బియల్ నారాయణ, వార్వా అధ్యక్షులు గురప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫ్లిప్ కార్ట్‌లో దీపావళి షాపోత్సవ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలో స్వదేశీయంగా అభివృద్ధి చెందిన ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క డిజిటల్ బీ 2బీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ అయిన ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్, ఈరోజు తమ బీ2బీ సభ్యుల కోసం దీపావళి షాపోత్సవ్‌ను అక్టోబర్ 25 నుండి నవంబర్ 12, 2023 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 'బోలో ఫైదే కి బోలి' అనే ట్యాగ్‌లైన్‌తో జరిగే ఈ వార్షిక విక్రయం మొత్తం 26 స్టోర్‌లలో అలాగే ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది.

ఆకట్టుకున్న మంచు శివలింగం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో వేములవలస జంక్షన్లో దుర్గాదేవి ఆలయం వద్ద శుక్రవారం అన్న సమారాధన సందర్భంగా ఆలయం వద్ద ఐస్‌తో చెక్కబడిన శివలింగం అమ్మవారి ప్రతిమలు భక్తులందరినీ ఆకట్టుకున్నాయి. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకూ మంచి దర్శనం ఇచ్చాయి. అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని అన్నదానంలో పాల్గొన్నారు. సుమారు 4000 మంది వరకు భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. అమ్మవారిని ఊరేగింపుతో ఆదివారం నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ, శ్రీలక్ష్మి ఆటో స్టాండ్ యూనియన్ ప్రెసిడెంట్ పతివాడ నర్సింగరావు తెలిపారు.

పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: వ్యాపారంలో నష్టం వచ్చిందని పట్టణంలోని ముస్లిం వీధికి చెందిన నక్క కనకదుర్గ రాజు (38) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం నక్క కనకదుర్గ రాజు కోటనందూరులో రెండేళ్ల క్రితం పాత మోటర్ సైకిల్ సేల్స్ వ్యాపారం పెట్టి, రూ. 8 లక్షలు నష్ట పోయాడని తెలిపారు. దీనికి మనస్తాపం చెందిన రాజు కూల్ డ్రింక్ లో పురుగుల మందు కలుపుకొని తాగినట్లు తెలిపారు. నోటి వెంట నురగలు రావడంతో అతని భార్య నక్క మకర జ్యోతి చూసి తన బంధువుల సహాయంతో చికిత్స నిమిత్తం తుని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ జిజిహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు మృతి చెందాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ గోవిందరావు తెలిపారు.

ఆటో బోల్తా వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆనందపురం: చందక వద్ద ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పద్మనాభం మండలం ఏనుగుల పాలెం గ్రామానికి చెందిన పట్నాల అప్పలరాజు (45) వృత్తిరీత్యా మంగళ షాప్ నిర్వహించుకొని కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గొట్టిపల్లి జంక్షన్ దగ్గర ఉన్న అతని షాప్ నుండి ఆనందపురం వైపు ఆటోలో వస్తుండగా చందక జంక్షన్ వద్ద ఆటో ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి ఆటో డ్రైవర్ రమేష్ సడన్ బ్రేక్ వేశారు. దీంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో వస్తున్న 5 గురు విద్యార్థులతో పాటు పట్నాల అప్పలరాజు రోడ్డుపై పడి ఆటో అప్పలరాజుపై ఉండిపోవడంతో తీవ్ర గాయాలై కాలు విరిగిపోయింది. అప్పలరాజును ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విద్యార్థుల్లో చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక సీఐ రామచంద్రరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన అప్పలరాజును పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మృతుడు భార్య వెంకట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పడవలు నడిపేందుకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో ఉన్న తాండవ రిజర్వాయర్ లో కానీ చెరువుల్లో కానీ బోటు పడవలు నడిపేందుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని గొలుగొండ ఎస్సై నారాయణరావు సూచించారు. తాండవ రిజర్వాయర్లో ప్రస్తుతం నీటిమట్టం ఎక్కువగా ఉండటం వల్ల పర్యాటకులను గాని ఇతరులను గాని రిజర్వాయర్లోకి తీసుకెళ్లకూడదని అలాగే చేపలు పట్టేందుకు వెళ్లేవారు అనుభవం ఉన్న వారే పడవలు బోటులు నడపాలని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు. అతిక్రమించిన వారిపై పోలీసులు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని పొగ చెట్ల పాలెం సాలిక మల్లవరం వెంకటాపురం అమ్మపేట గ్రామస్తులకు నోటీసులు ఎస్సై జారీ చేశారు.

విజయబాబును సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-రాంబిల్లి: గత 15 రోజులుగా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ పలు గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ దేవాలయాలను సందర్శిస్తున్న మాజీ ఎంపిపి కొలుకులూరి విజయ బాబు శుక్రవారం అచ్యుతాపురంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి టీడీపీ విస్తృత సమావేశానికి రాంబిల్లి మండలం నారాయణపురం నుంచి అచ్యుతాపురం వరకు 16వ రోజు పాదయాత్ర చేస్తూ మార్గమధ్యలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయకుమార్ విజయ బాబును కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. అనంతరం సమావేశానికి చేరుకున్న కొలుకులూరి విజయ బాబును టీడీపీ మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జెడ్పి చైర్ పర్సన్ లాలం భవాని భాస్కర్‌లు ఘనంగా సన్మానించారు. ఈ పాదయాత్రలో మాజీ జెడ్పిటిసి రాజాన నారాయణమ్మ, మాజీ వైస్ ఎంపీపీ గోన్నబత్తుల శేషు, ఏటికొప్పాక మాజీ ఎంపీటీసీ ఊడిరామకృష్ణ, ఐటీడీపి మండల ఇంచార్జ్ రాజాన వెంకునాయుడు, పైడియ్య, సీతారాం, చిన్నబాబు, శ్రీను, దేవుడు, యలమంచిలి టీడీపీ నాయకులు ఆడారి ఆదిమూర్తి, పందూరి శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ పాల్గొన్నారు.

తిరువాడలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం తిరువాడ గ్రామంలో శుక్రవారం కింతలి వల్లాపురం పశు వైద్యాధికారి డా.నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరం, పశు విజ్ఞాన బడి కార్యక్రమంనకు మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శీతాకాలంలో పశువుల సంరక్షణ, దూడపెయ్యలలో మరణాలు నివారణ, 75 శాతం సబ్సిడీ పై కాకి జన్న, అలసంద గడ్డి విత్తనాల లభ్యత, 500లకే లింగ నిర్ధారిత వీర్యం, డాక్టర్ వైయస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవలు, అజోల్లా గడ్డి పెంపకం గురించి పాడి రైతులందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంబులెన్సు వైద్యాధికారి డాక్టర్ శైలంద్ర, పారా వెట్ కిషోర్, ల్యాబ్ టెక్నీషియన్ కుమారి, అటెండెంట్ కిషోర్, పశు వైద్య సహాయకులు మట్టా శివ, గజాల శ్రీను పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలో అపచారంపై స్పందించిన ఈఓ

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం గుడి ఆవరణలో శునకం ప్రవేశం పై ఈవో శ్రీనివాసమూర్తి సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఛార్జ్ మోమొలు జారీచేశారు. మొన్న జరిగిన అప్పన్న ఆలయంలో అపచారంపై ఆలయ అధికారులు వైదిక స్వాములు చర్చించారు. శానిటరీ సిబ్బంది సెక్యూరిటీ గార్డులను పిలిపించి దేవాలయంలోకి శునకం ఎలా ప్రవేశించింది మీరు విధుల్లో ఉన్నారా ఉంటే ఎలా వచ్చింది అని ప్రశ్నించారు. సింహగిరిపై ఉన్న గిరిజన గ్రామం నకు చెందిన గ్రామస్తులతో కుక్కలు పెంచితే ఎలా అని అన్నారు . భక్తులపై కుక్కలు దాడి చేస్తే బాధ్యత ఎవరిది అని నిలదీశారు. ఇకపై సింహగిరిపై భక్తులకు ఇబ్బంది కలిగిస్తున్న కుక్కల నివారణకు జీవీఎంసీ అధికారుల సహాయంతో చర్యలు తీసుకోబోతున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. సంబంధిత పర్యవేక్షకులు ఆలయ అధికారుల సెక్యూరిటీ గార్డుల వరకు అప్రమత్తంగా ఉండాలని నిఘా పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ విషయమై సెక్యూరిటీ మేనేజింగ్ డైరెక్టర్ వారికి నోటీస్ జారీ చేయడమైనది సెక్యూరిటీ సిబ్బంది విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సెక్యూరిటీ ఏజెన్సీ నే రద్దు చేస్తామని హెచ్చరించారు.

భీమిలిలో వైసిపి మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలి



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సుమారు 49 రోజులుగా జైలులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని మరియు తనను చంపడానికి ప్రయత్నిస్తున్నారని ఏసీబీ కోర్టు మూడు పేజీల లేఖ రాసిరంటే..పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. భీమిలిలో ప్రజా చైతన్య యాత్రను శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై తనతో చర్చకు రావాలి పిలుపునిచ్చారు. దమ్ముంటే నన్ను మీటింగ్ కు ఆహ్వానించాలని మంత్రి బొత్సా కు బి.వి.రామ్ సవాల్. చంద్రబాబు నాయుడు అరెస్టై రోజులు గడుస్తున్నా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అతనికి వ్యతిరేకంగా ఒక్క సాక్ష్యం కూడా చూప లేకపోయిందన్నారు. ఇక వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సామాజిక బస్సు యాత్ర చేపడుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పార్లమెంటు కమిటీ కార్యదర్శులు బోడేపూడి దొరబాబు, చిలకా నర్సింగరావు, 1వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు, మద్దుల గురుమూర్తి, దబ్బాడ వెంకటరమణ, తెలుగు యువత నాయకులు గడే సదానంద, దండు వెంకటేష్, ఆళ్ళ రామమకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ బాధ భరించలేక మంత్రులు బస్సు యాత్ర

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అంబేద్కర్ విదేశీ విద్యలో అంబేద్కర్ పేరు తొలగించి జగన్ విదేశీ విద్యగా మార్చి దళితుల ఆత్మగౌరాన్ని దెబ్బతీశాడని తండ్రి రాజశేఖర్ రెడ్డి పేరు కూడా కనిపించకుండా జగన్ జపమే పరమావధిగా జగన్ రెడ్డి పెత్తందారీ వ్యవస్థ కనపడుతుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు మండి పడ్డారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను హత్య అతను ఇంటికే డోర్ డెలివరీ చేసిన అనంతబాబును పేరుకే పార్టీ నుండి సస్పెండ్ చేసి పార్టీ సమావేశంలో పాల్గొంటున్నాడని, జగన్ రెడ్డితో కలిసి బస్సులో ప్రయాణం చేస్తున్నాడని, అదే విధంగా కోడి కత్తి కేసులో వైసిపి అభిమాని శ్రీను దళిత యువకుడిని 5 సంవత్సరాలుగా జైల్లోనే మగ్గపెట్టి వారి జీవితాలను సర్వనాశనం చేసి తద్వారా ముఖ్యమంత్రి పదవికి గంప గుర్తుగా ఓట్లు కాజేసారని నాగ జగదీష్ అన్నారు. ప్రతి బహిరంగ సభలో జగన్ రెడ్డి నా ఎస్సీ, నా ఎస్టీ, నా బిసి, నా ముస్లిం మైనార్టీస్,అని నయవంచన చేస్తూ సామాజిక న్యాయానికి గొంతుకు కోసి సామాజిక బస్సు యాత్ర ఎలా చేస్తారని ఉత్తరాంధ్ర మంత్రులను బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, సిదర అప్పలరాజులను నాగ జగదీష్ ప్రశ్నించారు.

రాష్ట్ర మంత్రులు మూడు ప్రాంతాల్లో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి కాకుండా విహారయాత్ర లాగా జగన్ రెడ్డి బాధ భరించవలసి వస్తుందని అందుకే బస్సు యాత్ర చేస్తున్నారని, ప్రజలు సమస్యలు చెబుతున్నా వినకుండా సమావేశాలు ముగిస్తున్నారని, ప్రజలు స్వచ్ఛందంగా రావడం లేదని వాలంటరీలు సహాయంతో డ్వాక్రా గ్రూపు సభ్యులు, సంక్షేమ పథకాలు తీసుకున్న లబ్ధిదారులను బెదిరించి బలవంతంగా సమావేశాలకు తీసుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలక మల్లి బాబు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బద్రి చిన్నబ్బాయి, ముస్లిం మైనార్టీ సెల్ షేక్ రియాజ్, బీసీ సెల్ నాయకులు గుడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రెన్యువల్స్ దరఖాస్తు గడువు పొడిగింపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అతితక్కువ అపరాధ రుసుంతో మార్చి 31 2024 సంవత్సరంలోగా రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రెన్యువల్ కోసం ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఇటీవల పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఈ సంవత్సరం నుండి ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రెన్యువల్స్ కొరకు ఈనెల 31వ తేదీలోగా ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించడంతో దీనిపై విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్సా)సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంలో ఉన్న సాంకేతిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇంతకు ముందు మాదిరిగా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు కనీసం ఈ ఒక్క సంవత్సరానికి అవకాశం ఇవ్వాలని కోరగా మంత్రి స్పందిస్తూ ఈనెల 31వ తేదీ నుండి తాత్కాలిక అపరాధ రుసుముతో మార్చి నెలాఖరు వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు గడువు తేదీని పొడిగిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. మంత్రి బొత్సను కలిసిన వారిలో విశాఖ జిల్లా నుండి భాస్కరరావు, వాసుదేవరావు, శ్రీనివాస్, రవికుమార్, షణ్ముగరావు, శ్రీకాకుళం జిల్లా గణపతిరావు, రామ్మోహన్, శ్రీరామ్మూర్తి, విజయనగరం నుండి కృష్ణ, శ్రీను, ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓ వరం

విశాలాంధ్ర - హుకుంపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలకు ఓ వరం లాంటిదని స్థానిక మండల జెడ్పిటిసి రేగం మత్స్యలింగం చెప్పారు. మండలంలోని గత్తుం పంచాయతీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తుందన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాడి పోతురాజు, జిల్లా సంస్కృతిక విభాగ అధ్యక్షులు దిలీప్ కుమార్, జె ఎస్ సి మండల ఇన్చార్జి కిలో రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండబాబు, మండల అధ్యక్షుడు కొండబాబు, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్రమణి దేవి, ఈఓపిఆర్డి వెంకటేశ్వర్లు, సచివాలయం డిడిఓ అశోక్ కుమార్, వైద్య అధికారులు డాక్టర్ ప్రశాంత్ బాబు, అనూష, సర్పంచులు కృష్ణ, లక్ష్మయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: పట్టణంలోని కెహెచ్ వాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లంకా సూర్య నారాయణ, ధనిశెట్టి బాబూరావు, గూటూరు శ్రీనివాసరావు, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, ధనిశెట్టి మహేష్, కేశనకుర్తి సత్తిబాబు, ఎంపీడీఓ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, బిఎబిఎల్ మూర్తి, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చోడవరం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఏ.హేమంత్ కుమార్ పర్యవేక్షణలో శుక్రవారం చోడవరం -2లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం (ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం) నిర్వహించారు. ఆరోగ్యమే మహా భాగ్యం అన్న చందంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య సురక్షలో అధికారులు అందిస్తున్న వైద్య సేవలను ప్రతీ ఒక్కరూ పొందాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 500 మందికి పైగా వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఒ. శ్యాం సుందర్, ఎం.పి.పి. గాడి కాసమ్మ , ప్రభుత్వ వైద్యాధికారులు దమయంతి దేవి, సత్య దీపిక, సుమేద మేఘన, సర్పంచ్ బండి నూకలమ్మ శ్రీనివాస్, డాక్టర్ బందారు సత్యనారాయణ, ఓరుగంటి నెహ్రూ బాబు తదితరులు పాల్గొన్నారు.

పగడ్బందీగా ఓటర్ సవరణ ప్రక్రియ

విశాలాంధ్ర - రంపచోడవరం: రంప చోడవరం నియోజకవర్గ పరిధిలో 11 మండలాలలో ఓటర్ జాబితాలో తప్పులు సరి చేయుటకు బూత్ స్థాయి అధికా రులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల సవరణ కొరకు తగు చర్యలు తీసుకోవడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ సవరణ ప్రక్రియ గురించి సబ్ కలెక్టర్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో 11 మండలాలలో ఎన్నికల సంఘం నిబంధన మేరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల పేర్లు తప్పులు ఉన్న వాటిని సరి చేయుటకు బూత్ స్థాయి అధికారులను సర్వే చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 399 పోలింగ్ బూతులకు ప్రస్తుతం రెండు లక్షల 72 వేల నలుగురు ఓటర్లు ఉన్నారని గుర్తించామన్నారు. 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునే విధంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నవంబర్ నెల 4, 5వ తారీఖు వరకు నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశంలో కె.బాలకృష్ణ, ఎస్.బోజ్జి రెడ్డి, పి.శ్రీనివాసరావు, మడకం వరప్రసాద్ దొర, డిప్యూటీ తాసిల్దార్ యన్.వి.వి.సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్లు డి.ఇందిరాబాయి, టి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతం కావాలి: పంచకర్ల రమేష్‌బాబు

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం మాడుగులలో నియోజకవర్గ నాయకులు రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాయకత్వం లేక మాడుగుల నియోజకవర్గం వెనుకబడి ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న బూడి ముత్యాలనాయుడు ఎమ్మెల్యే ఉన్నప్పుడు ఒకలా ఉన్నారని, ఇప్పుడు మరొలా వ్యవహ రిస్తున్నారన్నారు. గతంలో టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా పథకాలు అందాయని, వైసిపి వచ్చిన తర్వాతే ప్రజలకు పథకాలు అందుతున్నాయని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నియోజక వర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు జనసైనికులందరూ ఇప్పటి నుంచే శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ సురేఖతో పాటు నాలుగు మండలాల నుండి జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - పద్మనాభం: పోలీస్ సిబ్బంది విధి, విధానాల నిర్వహణపై విద్యార్థులకు స్థానిక పద్మనాభం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎన్.సన్యాసినాయుడు అవగాహన కల్పించారు. శుక్రవారం స్థానిక పద్మనాభం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పోలీస్ స్టేషన్‌కి విచ్చేయడంతో స్థానిక సిఐ ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది వారిని సాదరంగా గౌరవించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 40 మంది విద్యార్థులతో సిఐ ఎన్.సన్యాసినాయుడు మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధి,విధానాలపైన, పలు కేసులలో సెక్షన్లు మరియు కోర్టులు విధించే శిక్షల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎస్సై డి రాము, స్టేషన్ రైటర్ దాలినాయుడు, పలువురు కానిస్టేబుళ్లు, స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

61 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - సీలేరు: అక్రమంగా తరలిస్తున్న 61 కేజీల గంజాయిని పట్టుకున్నామని సీలేరు ఎస్సై జె.రామకృష్ణ తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో టిఆర్‌సి క్యాంపు వద్ద వాహన తనిఖీ చేస్తుండగా మహారాష్ట్రకు చెందిన ఐచర్ వ్యాన్‌లో ఈ గంజాయి పట్టుబడిందన్నారు. దీంతో మహారాష్ట్రకు చెందిన అజిత్ సుకదేవ్, పసుపిలంకకి చెందిన వప్పుల ప్రభాకర్ అనే ఇద్దరిని అరెస్టు చేసి వాహనంను సీజ్ చేశామని ఎస్సై పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే పిడి యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని, ఇప్పటికే సీలేరు పరిధిలో ఆరు పిడి యాక్టు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

సీలేరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

విశాలాంధ్ర - సీలేరు: అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని జీకేవీధి మండలం సీలేరు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జె.రామకృష్ణ విద్యార్థులకు స్టేషన్‌లోని వివిధ విభాగాలకు సంబంధించి ఆయుధ సామగ్రి గురించి వివరించడంతో పాటు పోలీసు విధులను స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రిలయన్స్ డిజిటల్ ఉష ఐ చెఫ్ శ్రేణి ఉపకారణాలు

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్స్ బ్రాండ్ ఉష, తాజాగా ఉషా ఇంటర్నేషనల్, ముంబైలోని జుహూలోని జేవీపీడీ స్కీమ్‌లోని రిలయన్స్ డిజిటల్‌లో ప్రీమియం ఐ చెఫ్ శ్రేణి క్రింద ఐదు కొత్త వినూత్న వంటగది ఉపకరణాలను ప్రారంభించింది. కొత్తగా ప్రారంభించిన ఐ చెఫ్ శ్రేణి గృహ ఉపకరణాలు విశాఖపట్నంలోని సీఎమ్ఆర్ మాల్‌లోని రిలయన్స్ డిజిటల్ రిటైల్ స్టోర్‌లో అందుబాటులో ఉంటాయి. వంట చేసే విధానం రోజురోజుకి మారిపోతోంది. ఎప్పటికప్పుడు ఈ విభాగంలో సరికొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. అన్నింటికి మించి సాంకేతికత అగ్రభాగంలో ఉంటోంది. కొత్తగా ప్రారంభించబడిన ఉత్పత్తులు భారతదేశం అంతటా, ఢిల్లీ ఎన్ సీ ఆర్, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, మంగళూరు, చండీగఢ్, కాన్పూర్, లక్నో వైజాగ్ వంటి ప్రధాన నగరాల్లో ఎంపిక చేసిన రిలయన్స్ డిజిటల్ స్టోర్‌లలో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయి.

గాజువాక జోన్‌లో భారీగా ఆస్తి పన్నులు వసూళ్లు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ గాజువాక జోన్ రెవెన్యూ అధికారులు ఆస్తిపన్ను వసూళ్లలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి భారీగా ఆస్తిపన్ను వసూళ్లకు శ్రమిస్తున్నారు. 56వ వార్డులో 45 లక్షల 13 వేల 736 రూపాయలు చెక్కులను వసూలు చేయగా, 50వ వార్డులో 11 లక్షల 92 వేల 696 చెక్కులను వసూలు చేశారు. మొత్తం గాజువాక జోన్‌లో 57 లక్షల 6 వేల 432 చెక్కులను జోనల్ కమిషనర్ సింహాచలంకు ఆర్‌వోలు రామనారాయణ, శ్రీకాంత్, ఆర్ఐలు సుభాన్, రెడ్డి మోహన్, శివలు శుక్రవారం అందజేశారు. గాజువాక జోన్‌లో పరిశ్రమలు సంస్థల దగ్గర ఉన్న ఆస్తి పన్ను వసూళ్లలో ఈ రెవెన్యూ అధికారులు చేస్తున్న కృషిని జివిఎంసి కమిషనర్ అభినందించారు.

వికలాంగునికి ట్రై సైకిల్ అందజేత

విశాలాంధ్ర - చింతపల్లి: అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శివప్రసాద్ దంపతుల ఉదారతతో వికలాంగునికి ట్రై సైకిల్ (మూడు చక్రాల సైకిల్) వితరణగా అందజేశారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని రింతాడ పంచాయితీ కదుగుల గ్రామానికి చెందిన వికలాంగుడు కామేశ్వరరావు వినియోగించే ట్రై సైకిల్ (3 చక్రాల సైకిల్) శిథిలావస్థకు చేరడంతో ఆయన పడుతున్న ఇబ్బందిని చింతపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు గుర్తించి విషయాన్ని శివప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన వికలాంగునికి ఉపయోగపడే మూడు చక్రాల రిక్షాను స్థానిక పాత్రికేయుడు చల్ల రాజు ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ కు రిక్షాను అందజేయడంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సతీష్, జిల్లా కార్యదర్శి వనరాజు, సభ్యులు పెయ్యల శ్రీను, వంకల కోటి, గబ్బాడ నాగేశ్వరావు, జుర్రా ప్రసాద్, సంకు రవి, వనసల చిట్టిబాబు, నాని, షేక్ సత్తార్ తదితర పాత్రికేయుల చేతుల మీదుగా కామేశ్వరరావుకు ట్రై సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు తో పాటు, విషయం తెలియ పరిచిన వెంటనే కామేశ్వరరావుకు ట్రై సైకిల్ పంపించి వారి ఉదారతను చాటుకున్న మాధవి, శివప్రసాద్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.